# అలరించిన చిన్నారుల శాస్త్రీయ జానపద నృత్యాలు

**కావలి :పెన్ పవర్ -(ఆర్సీ ఇంచార్జ్ )నవంబర్ 6**

డాక్టర్ డి.ఆర్ విశ్వోదయ బాలల దినోత్సవ సాంస్కృతిక పోటీలు;డాక్టర్ రామ్ సెంటర్ ఆధ్వర్యంలో; జవహర్ భారతి యం.యం.హాలు పద్మ విభూషణ్ రతన్ టాటా ప్రాంగణంలో విశ్వోదయ రెక్టార్ దొడ్ల వినయకుమార్ రెడ్డి, రామ్ సెంటర్ డైరెక్టర్ కూనం తాతిరెడ్డి , ఆర్గనైజర్ జక్కుల జ్యోతిశ్రీ పర్యవేక్షణలో శాస్త్రీయ, జానపద నృత్యాలు ఘనంగా జరిగాయి. వివిధ పాఠశాలల విద్యార్థులు ప్రదర్శించిన శాస్త్రీయ, జానపద నృత్యాలు;అందరిని ఆకట్టుకుని అలరించాయి. విద్యార్థులు తమ ప్రతిభతో, అభినయంతో, హావభావాలతో పోటాపోటీగా అలరించారు. న్యాయ నిర్ణేతలుగా సూరిశెట్టి రామచంద్రయ్య, గుత్తి ఉషశ్రీ, నల్లూరు రామకృష్ణ, నల్లూరు ప్రశాంతి, వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఆర్ మాల్యాద్రి, పీ ప్రసాద్ రెడ్డి, బ్రహ్మయ్య, శిరీష, అమరావతి పాల్గొన్నారు.



పెన్ పవర్
నెల్లూరు । తిరుపతి । చిత్తూరు

# మాలేపాటి కుటుంబానికి అండగా ఉంటాం

## రాజకీయంగా ఎదిగేందుకు వెన్నుదన్నుగా నిలుస్తాం

## రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్స్ శాఖల మంత్రి నారా లోకేష్







**దగదర్తి :పెన్ పవర్- నవంబర్ 6**

మాలేపాటి సుబ్బానాయుడు కుటుంబానికి తెలుగుదేశం పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందని, ఆ కుటుంబం రాజకీయంగా కూడా ఎదిగేందుకు వెన్నుదన్నుగా నిలుస్తామని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్స్ శాఖల మంత్రి నారా లోకేష్ అన్నారు. గురువారం ఉదయం దగదర్తిలోని మాలేపాటి సుబ్బానాయుడు నివాసానికి విచ్చేసిన మంత్రి నారా లోకేష్ కుటుంబసభ్యులను పరామర్శించారు. భార్య మాలేపాటి భవాని, కుమారుడు లోకేష్, ఇతర కుటుంబసభ్యులను ఓదార్చారు. అన్నివిధాల తోడుగా ఉంటామని ధైర్యం చెప్పారు. మాలేపాటి సుబ్బానాయుడు, మాలేపాటి భానుచందర్ నాయుడు చిత్రపటాలకు మంత్రి నారా లోకేష్, జిల్లా ఇంచార్జి మంత్రి, రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమశాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ పాత్రికేయులతో మాట్లాడుతూ మాలేపాటి సుబ్బానాయుడు, భానుచందర్ వంటి గట్టి కార్యకర్తలను కోల్పోవడం బాధాకారమన్నారు. మండలపార్టీ అధ్యక్షుడుగా, రాష్ట్ర ఆగ్రోస్ ఇండస్ట్రీస్ కార్పొరేషన్ చైర్మన్‌గా, నియోజకవర్గ ఇన్‌చార్జిగా మాలేపాటి సుబ్బానాయుడు పార్టీ పట్ల నిబద్ధత, క్రమశిక్షణతో పనిచేశారన్నారు. తాను రాజకీయాల్లోకి వచ్చిన నాటి నుండి సుబ్బానాయుడుతో మంచి పరిచయం ఉందన్న లోకేష్, కేబినెట్ మీటింగ్ అయిన వెంటనే సుబ్బానాయుడు అనారోగ్యానికి గురైన విషయం తెలుసుకుని, ఆసుపత్రికి వెళ్లి పరామర్శించానని, మంచి వైద్యం అందించాలని వైద్యులకు సూచించినట్లు చెప్పారు. దురదృష్టవశాత్తు సుబ్బానాయుడు మృతి చెందడం బాధాకరమని, పార్టీకి తీరనిలోటుగా లోకేష్ ఆవేదన వ్యక్తం చేశారు.రాష్ట్రంలో బలమైన నాయకుడిని కోల్పోయామన్నారు. యువగళం పాదయాత్రలో తనతో పాటు ఐదు రోజులు దగ్గరుండి ముందుకు నడిచాడని చెప్పారు. కార్యకర్తలకు టిడిపి ఎప్పుడూ అండగా ఉంటుందని లోకేష్ గుర్తుచేశారు. కార్యకర్తలకు సంక్షేమ నిధి ఏర్పాటు చేసిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని అన్నారు. 135 కోట్ల రూపాయలు కార్యకర్తల సంక్షేమానికి నిధి ఏర్పాటు చేసినట్లు చెప్పారు. మాలేపాటి కుటుంబానికి అండగా మాత్రమే కాదు, రాజకీయంగా పైకి తీసుకొచ్చేందుకు వ్యక్తిగతంగా తోడుగా వుంటానని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపీలు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, బీద మస్తాన్‌రావు, ఎమ్మెల్సీలు బల్లి కల్యాణ్‌చక్రవర్తి, భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి, ఎమ్మెల్యేలు పల్లా శ్రీనివాసరావు, సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి, ఇంటూరి నాగేశ్వరరావు, కాకర్ల సురేష్, రాష్ట్ర వక్ఫ్‌బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్, నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

## ఆర్థిక దోపిడి సామాజిక పీడనల నుండి

# విముక్తి సోషలిజంతోనే సాధ్యం

## సిపిఎం జిల్లా కార్యదర్శి వాడ గంగరాజు



**పలమనేరు,పెన్ పవర్, నవంబరు 06**

ఆర్థిక దోపిడి సామాజిక పీడనల నుండి విముక్తి సోషలిజంతోనే సాధ్యమని సిపిఎం జిల్లా కార్యదర్శి వాడ గంగరాజు అన్నారు.గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. 108 సంవత్సరాల క్రితం 1917 నవంబర్ 7న రష్యాలో లెనిన్ నాయకత్వంలో సోషలిజం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రపంచానికే దశాదిశా నిర్దేశించిన సోషలిజం ఫలితాలు ప్రపంచవ్యాప్తంగా పుంజుకుంటున్నాయని తెలిపారు.నవంబరు 7వతేదీ సోషలిస్టు విప్లవ దినోత్సవం విస్తృతంగా విద్యార్థుల్లోనూ మేధావులను రైతులు కార్మికుల అన్ని వర్గాల్లోనూ తీసుకెళ్లడానికి సిపిఎం శ్రేణులు కృషి చేస్తాయని డిగ్రీ కాలేజీ వద్ద విద్యార్థులకు కరపత్రాలు ఆయన పంపిణీ చేశారు. ప్రపంచంలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం సోషలిజమే ప్రత్నామ్యాయ మార్గమని సోషలిజం గురించి ప్రస్తుతం ఉన్న జనరేషనికి అర్థం కావాలని దీనికోసం సిపిఎం విస్తృతంగా రకరకాల కార్యక్రమాలతో ప్రచారం చేస్తున్నదని తెలిపారు. అందులో భాగంగానే కరపత్రాలు పంపిణీ కార్యక్రమం చేస్తున్నామని తెలిపారు. ఇంకా సదస్సులు చర్చాగోష్టులు సభలు నిర్వహిస్తామని తెలిపారు.దేశంలో మతోన్మాద బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత రాజ్యాంగాన్ని రద్దు చేస్తామని, మనువాదాన్ని తీసుకొస్తామని చెప్పుతూ ప్రజలను మభ్యపెడుతూ ఎన్నికల్లో లబ్ధి పొందుతున్నారని ధ్వజమెత్తారు.ప్రజల అభివృద్ధి అంటే పెద్ద పెద్ద మేడలు కాదని వాళ్ళ ఆర్థికంగా సామాజికంగా అభివృద్ధి అయినప్పుడే ఇది నిజమైన అభివృద్ధి అని అలాంటి అభివృద్ధి సిపిఎం నేతృత్వంలో కేరళ రాష్ట్రంలో పేదరికం నిర్మూలించిన ఘనత కమ్యూనిస్టులకు సాధ్యమైందన్నారు. స్వాతంత్రం వచ్చి 76 సంవత్సరాలు అవుతున్నా ఇంకా దేశంలో గాని ఇతర రాష్ట్రాల్లో గాని పేదరికాన్ని ఎందుకు నిర్మూలించలేదని ప్రశ్నించారు.అందుకే ప్రతి సమస్యకు ప్రత్నామ్యాయమే మార్గమని తెలిపారు. అలాంటి సోషలిస్టు విప్లవం స్ఫూర్తితో ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాల్లో సోషలిజం వైపు ప్రజల ఆలోచిస్తున్నారని దేశంలో కూడా అలాంటి ఆలోచనలు చేయాలని పిలుపునిచ్చారు. నవంబర్ 7 అక్టోబర్ విప్లవం దినోత్సవం సందర్భంగా సోషలిజం సాధించేందుకు యువతరం నడుము కట్టాలని,శ్రామిక వర్గం రాజ్యాధికారం కోసం పోరాడాలని,అప్పుడే ఆర్థిక సామాజిక న్యాయం సాధించుకో గలుగుతామన్నారు. కష్టజీవికి పట్టం కట్టేది సోషలిజం,సమానత్వం ప్రజాస్వామ్యం సంపూర్ణంగా వెలసిల్లే వ్యవస్థ సోషలిజం, నిజమైన మానవత్వం పరిపూర్ణంగా వికసించే వ్యవస్థ సోషలిజం అందుకే సోషలిజమే మన మార్గం,సోషలిజం సాధించే దిశగా ముందుకు సాగుదాం సమైక్యంగా ముందడుగు వేద్దాం సోవియట్ పోరాట స్ఫూర్తితో వర్ధిల్లాలి,అని చాటి చెబుదాం అని పిలిపించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు గిరిధర్ గుప్త,ఓబుల్ రాజు నాయకులు లక్ష్మయ్య, ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

# కోటంరెడ్డి ఆశయం..

# కళ్యాణ్ రెడ్డి ఆచరణ

**పేదల ఆకలి తీరుస్తున్న కె ఆర్ చారిటబుల్ ట్రస్ట్**
**-గిరిజనులకు పండుగ రోజుగా కళ్యాణ్ రెడ్డి పుట్టినరోజు**
**గద్దగుంట గిరిజనులకు కొండంత అండగా నిలిచిన వేలూరు**
**40 కుటుంబాల వారికి 14 రకాల నిత్యవసర సరుకులు**
**వేలూరు కళ్యాణ్ రెడ్డిని నిండు మనసుతో ఆశీర్వదించిన గిరిజనులు..**



**పెళ్లకూరు, పెన్ పవర్, నవంబర్ 6**

నిరాశ నిస్పృహలలో కొట్టుమిట్టాడుతున్న అభాగ్యులను ఆదుకుని ఆదరించాలని ఆకాంక్షించే నెల్లూరు రూరల్ శాసనసభ్యులు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి వారి సోదరులు నెల్లూరు రూరల్ టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ కోటంరెడ్డి గిరిధర్ రెడ్డిల ఆలోచనలకు అనుగుణంగా... వారి ఆశయాలను ఆచరణలో పెట్టే భక్తుడిగా నెల్లూరు రూరల్ నియోజకవర్గంలోని వేదయపాలెం ప్రాంతానికి చెందిన టిడిపి యువజన నాయకులు వేలూరు కళ్యాణ్ రెడ్డి ఎన్నో సేవ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. గురువారం తన జన్మదినాన్ని పురస్కరించుకుని కె.ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా దారిద్ర్యంలో మగ్గుతున్న గిరిజన కుటుంబాల వారిని ఆదుకునే విధంగా ముందుకు వచ్చారు. పేద ప్రజలకు సేవ చేయడంతో పాటు పేదరికంలో మగ్గుతున్న వారికి తోడుగా నిలిచి .. వారి కష్ట నష్టాలలో అండగా నిలవడంతో పాటు వారి ఆకలి తీర్చే వారుగా ఉండాలని తెలియజేస్తూ వచ్చే ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ఆలోచనలను, ఆశయాలను గుండెల నిండా నింపుకున్న టిడిపి యువజన నాయకులు వేలూరు కళ్యాణ్ రెడ్డి పేదవారిపై ఎంతో మమకారం పెంచుకున్నారు. కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, కోటంరెడ్డి గిరిధర్ రెడ్డిలకు నిజమైన భక్తుడుగా తెలుగుదేశం పార్టీలో కొనసాగుతూ వారి ఆదేశాలే శ్రీరామరక్షగా వేలూరు కళ్యాణ్ రెడ్డి ముందుకు సాగుతున్నారు. ఈ క్రమంలో తన జన్మదినాన్ని పురస్కరించుకుని ఓజిలి మండలం గ్రద్దగుంట గిరిజన కాలనీలోని సుమారు 40 కుటుంబాల గిరిజనులకు 14 రకాల నిత్యవసరాలు సరుకులను తన సోదరుడు వేలూరు సాయి గిరిధర్ రెడ్డి, రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత మల్లిశెట్టి శివప్రసాద్ చేతుల మీదుగా గిరిజన కుటుంబాల వారికి అందజేశారు. అక్కడ గిరిజనులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు తెలుసుకొని వారికి తోడుగా నిలవాలన్న ఆలోచనతో నిత్యవసర సరుకులు పంపిణీ చేసి తమ దాతృత్వాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా అక్కడి గిరిజనులు నిండు మనసుతో వేలూరు కళ్యాణ్ రెడ్డిని ఆశీర్వదించి పేదలకు అండగా నిలుస్తున్న వారికి దేవుని దీవెనలు ఎప్పుడు ఉంటాయని ఆకాంక్షించారు. చిన్నపిల్లలు మొదలుకొని పెద్దల వరకు వేలూరు కళ్యాణ్ రెడ్డికి ఈ సందర్భంగా జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కె.ఆర్ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు సునీల్, చెంచయ్య, స్థానిక గిరిజన కుటుంబాలు వారు ఉన్నారు.

# ఇండియన్ పొటాష్ లిమిటెడ్ (ఐపీల్) వారి ఆర్థిక సహకారంతో

# రాష్ట్రీయ సేవా సమితి (రాస్) వారు సమగ్ర వైద్య శిబిరాల నిర్వహణ






**శ్రీకాళహస్తి,పెన్ పవర్,నవంబర్ 6 :**

రాష్ట్రీయ సేవా సమితి (రాస్) మరియు చైల్డ్ ఫండ్ ఇంటర్నేషనల్ వారి సంయుక్త ఆధ్వర్యంలో ఇండియన్ పొటాష్ లిమిటెడ్ (ఐపీల్) సంస్థ వారి ఆర్థిక సహకారంతో రేణిగుంట మండలంలోని గాజులమండ్యం, అత్తూరు మరియు నల్లపాలెం గ్రామాలలో సమగ్ర వైద్య శిబిరాలను, 06.11.2025 న విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని రాస్ జనరల్ సెక్రటరీ శ్రీ వెంకటరత్నం నాయుడు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రజల సంక్షేమం కోసం రాస్ సంస్థ గత 40సంవత్సరాలుగా వివిధ రకాల అభివృద్ధి కార్యక్రమాలను నిర్వహిస్తుందని, భవిష్యత్తులో ఐపీల్ వంటి సంస్థల సహకారంతో మరిన్ని సేవా కార్యక్రమాలను చేపడతామని తెలిపారు. ఐపీల్ సంస్థ బ్రాంచ్ మేనేజర్ బాలసుబ్రమణ్యం మాట్లాడుతూ భవిష్యత్తులో రేణిగుంట మండలంలో మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు నిర్వహించడానికి సహకారం అందిస్తామని మరియు సంస్థ ఉత్పత్తులను ప్రజలకు చేరువు చేయడంలో రాస్ సంస్థ అందించిన సాకారాన్ని హర్షించడం జరిగింది. కార్యక్రమంలో భాగంగా మండల పశువైద్య సహాయ సంచాలకురాలు శ్రీమతి సునీత, పశువైద్యులు శ్రీ రెడ్డెప్ప రెడ్డి (గాజులమండ్యం పంచాయతి) శ్రీమతి స్రవంతి (మల్లవరం పంచాయతి) మరియు శ్రీమతి అనూష (కృషి విజ్ఞాన కేంద్రం) సమన్వయంతో పశువులకు గర్భ నిర్ధారణ పరీక్షలు మరియు డి వార్మింగ్ నిర్వహించి, అవసరమైన మందులు ఇవ్వడం జరిగింది. పశువుల ఆరోగ్యం, పెరుగుదల, పునరుత్పత్తి మరియు సీజనల్ వ్యాధుల నివారణపై అవగాహన కల్పించి మినరల్ మిశ్చర్లను ఉచితంగా పంపిణీ చేయడం జరిగింది. కృషి విజ్ఞాన కేంద్ర డైరెక్టర్ శ్రీనివాసులు నాయుడు, వారి శాస్త్రవేత్తల బృందం మరియు మండల వ్యవసాయ అధికారులు పర్యవేక్షణలో భూసార పరీక్షలు నిర్వహించారు. భూమిలో పోషక విలువల స్థాయి గురించి రైతులకు వివరించి, సేంద్రియ వ్యవసాయం, అధిక దిగుబడి ఇచ్చే పంటలు గురించి అవగాహన కల్పించారు. జింక్ రసాయనాలు రైతులకు ఉచితంగా అందజేశారు. కార్పొరేట్ ఆసుపత్రుల సమన్వయంతో గ్రామ ప్రజలకు ఉచిత వైద్య శిబిరాలను ఏర్పాటు చేశారు. జనరల్ మెడిసిన్ డాక్టర్ అర్జున్, స్త్రీల వైద్య నిపుణులు డాక్టర్ నిహారిక, చిన్నపిల్లల వైద్య నిపుణులు డాక్టర్ కళ్యాణి మరియు దంత వైద్య నిపుణులు డాక్టర్ శిరీష రావు వారి సిబ్బందితో ప్రజలకు వివిధ రకాల వైద్య పరీక్షలు నిర్వహించి ఆరోగ్య సమస్యలు ఉన్నవారికి అవసరమైన మందులను ఉచితంగా అందజేయడం జరిగింది. ఆరోగ్య సమస్య తీవ్రత అధికంగా కలిగిన వారికి తదుపరి వైద్య సేవలను కూడా ఉచితంగా అందజేయడం జరుగుతుందని తెలిపారు. వ్యక్తిగత పరిశుభ్రత, రోగనిరోధక చర్యలు మరియు ఆరోగ్య సంరక్షణపై అవగాహన కల్పించారు. ఈ సమగ్ర వైద్య శిబిరాల ద్వారా 350కి పైగా పశువులు, గొర్రెలు మరియు మేకలు, 400 మంది పిల్లలు, గర్భిణీ స్త్రీలు మరియు గ్రామస్తులు, 150 మంది రైతులు లబ్ధి పొందడం చాలా ఆనందకరంగా ఉందని రాస్ - బాలాజీ బాలవికాస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీ రమేష్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో రాస్ మరియు ఐపీల్ సంస్థ సిబ్బంది, ఆస్టర్ నారాయణద్రి హాస్పిటల్ మరియు సి కే ఎస్ దంత వైద్యశాల సిబ్బంది, గ్రామ పెద్దలు మరియు ప్రజలు పాల్గొన్నారు.



# ఇంటి వద్దకే ముఖ్యమంత్రి సహాయానిధి -బొజ్జల బృందమ్మ









**శ్రీకాళహస్తి,పెన్ పవర్,నవంబర్ 6 :**

శ్రీకాళహస్తి మండలం మరియు ఏర్పేడు మండలం నుంచి 13 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను వారి ఇంటివద్దకె వెళ్లి అందించిన బొజ్జల బృందమ్మ

లబ్ధిదారుల వివరాలు

పంగూరు - మునికృష్ణయ్య -64,348/-
చిందేపల్లి -ఈశ్వరయ్య -84,928/-
సీతారాంపేట - నరసింహులు -35,527/-
ఇసుకతాగేలి -హేమాద్రి -18,000/-
పాతవీరాపురం -మోహనకృష్ణ -1,53,008/-
గుడిమల్లం -జయరాం మొదలెయర్ -43,565/-
గోవిందవరం -శరత్ కుమార్ -2,13,916/-
మునగలపాలెం - రాజేశ్వరి -5,98,109/-
చెల్లూరు -కిరణ్మయి -20,000/-
ముసలిపేడు -వై రామచంద్ర-51,084/-
శ్రీకాళహస్తి మండలం
వెంకటరత్నం -47,547,
నవీన్ రాజు - 53,500

## వేగాని నియంత్రించండి ప్రాణాలను కాపాడుకోండి...

**పెళ్లకూరు ఎస్ ఐ కె.నాగరాజు**





**పెళ్లకూరు, పెన్ పవర్, నవంబర్ 6**

తిరుపతి జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు ఆదేశాల మేరకు డిఎస్పి చెంచు బాబు ఆధ్వర్యంలో నాయుడుపేట రూరల్ సీఐ సంగమేశ్వరరావు సూచనలు మేరకు పెళ్ళకూరు మండలం లో నాయుడుపేట నుండి తిరుపతి జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదాలు అరికట్టడంలో వాహనాల వేగ నియంత్రణ చర్యలను తీసుకోవడం జరుగుతుందని, ఈ అధునాతన పరికరంతో ఈ రహదారిపై వెళ్లే వాహనాలు వేగాన్ని పరిశీలించి అతివేగంగా వెళ్లే వాహనాలకు ఫైన్ వేయడం జరుగుతుందని తద్వారా వాహనదారులు అతివేగాన్ని తగ్గించుకోవడం జరుగుతుందని పెళ్ళకూరు ఎస్ ఐ కె. నాగరాజు తెలియజేశారు.

## ప్రజలకు విపిఆర్ నేత్ర ఉత్తమ సేవలు





**నెల్లూరు పెన్ పవర్ నవంబర్ 6**

ప్రజలకు కంటి పరీక్షలు చేసే విషయంలో విపిఆర్ నేత్ర ఉత్తమ సేవలు అందిస్తోంది. కంటి అద్దాలు తీసుకుని వారి చూపును మెరుగుపరుస్తోంది. గురువారం తిమ్మారెడ్డిపాలెం పంచాయతీలో విపిఆర్ నేత్ర బస్సు ను ఏర్పాటు చేయగా 238 మంది పరీక్షలు చేయించుకున్నారు. వీరిలో 181 మందికి సిబ్బంది కంటి అద్దాలు అక్కడికక్కడే అందజేశారు. సాయంత్రం అయినా కూడా విపిఆర్ నేత్ర సేవలు కొనసాగుతుండటం విశేషం. విపిఆర్ నేత్ర బస్సును శుక్రవారం ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు కొండారెడ్డిపాలెం పంచాయతీలోని రామాలయం సమీపంలో ప్రజలకు అందుబాటులో ఉంచనున్నారు. కావున పంచాయతీ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి.

## బుచ్చిరెడ్డిపాలెం నారాయణ పాఠశాలలో ఘనంగా జరిగిన ఈ కిడ్స్ ఎస్ ఎల్ సి కార్యక్రమం








**బుచ్చిరెడ్డిపాలెం పెన్ పవర్ నవంబర్ 6**

బుచ్చిరెడ్డిపాలెం నారాయణ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో జిఎం వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి గారి ఆధ్వర్యంలో ప్రిన్సిపల్ ఇస్మాయిల్ గారు ఎస్ ఎల్ సి కార్యక్రమమును పాఠశాల ఆవరణంలో ఘనంగా నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమాన్ని ముందుగా స్కూల్ ఏ జి ఎం రమణా రెడ్డిగారి చేతుల మీదుగా జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించడం జరిగినది. ఈ కార్యక్రమంలో బాగంగా నర్సరి. పి పి 1 మరియు పి పి 2 తరగతుల కు సంబంధించిన విద్యార్థులకు సెమిస్టర్ వన్ జూన్ నుండి అక్టోబర్ వరకు జరిగిన అకాడమిక్ ప్రోగ్రాం షెడ్యూల్ లో ఉన్నటువంటి అన్ని సబ్జెక్టుల పాఠ్యంశాలను విద్యార్థులు తల్లిదండ్రుల సమక్షంలో ఎంతో చక్కగా వివరించటం జరిగింది. ఈ వివరణను ప్రత్యక్షంగా వీక్షించినటువంటి తల్లిదండ్రులు ఎంతగానో ఆనందాన్ని వ్యక్తం చేశారు ఈ కార్యక్రమాలో ఏజీఎం రమణారెడ్డి గారు కోఆర్డినేటర్ దీప్తి గారు ఏవో కృష్ణ మోహన్ వైస్ ప్రిన్సిపాల్ సుహాసిని ఉపాధ్యాయ ఉపాధ్యాయేతర సిబ్బంది మరియు తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయటం జరిగింది.

## కొత్తపల్లిలో రాష్ట్రీయ గోకుల్ మిషన్ ఉచిత పశువైద్య శిబిరం

**లింగ నిర్ధారిత వీర్యం, ఈటీ పద్ధతులపై రైతులకు అవగాహన...**





**కావలి :పెన్ పవర్-( ఆర్సీ ఇంచార్జ్) నవంబర్ 6**

కావలి రూరల్ మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామంలో గురువారం రాష్ట్రీయ గోకుల్ మిషన్ సౌజన్యంతో పశువులకు ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం నిర్వహించారు. ముందుగా కావలి డివిజన్ పశుసంవర్ధక శాఖ ఉపసంచాలకులు మల్లారెడ్డి శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశువులను సకాలంలో ఎద లక్షణాలు గుర్తించి, కృత్రిమ గర్భాధారణ చేయించాలని రైతులకు విజ్ఞప్తి చేశారు. నెల్లూరు జిల్లా పశుగణాభివృద్ధి సంఘం ఈవో శ్రీనివాసరావు మాట్లాడుతూ లింగ నిర్ధారిత వీర్యం ఉపయోగించడం ద్వారా పశువులలో 90% పైగా ఆడదూడలు పొందే అవకాశం ఉందని తెలిపారు. కావలి ప్రాంతీయ పశు వైద్యశాల సహాయ సంచాలకుడు డాక్టర్ వై.వి కామేశ్వరరావు మాట్లాడుతూ పాడి రైతులు ఏడాదికి ఒక దూడ పొందే విధంగా సరైన యాజమాన్య పద్ధతులు పాటించాలని తెలియజేశారు. స్థానిక పశు వైద్యాధికారి డాక్టర్ బి.వి.ఆర్ నాయక్ పశువులలో ఎంబ్రియో ట్రాన్స్ఫర్ పద్ధతి ద్వారా మేలు జాతి దూడలను పొందవచ్చని వివరించారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో పశువులకు విస్తృత చికిత్సలు అందించారు: 55 దూడలకు నట్టల నివారణ, 28 సాధారణ చికిత్సలు, గర్భకోశ వ్యాధి చికిత్సలు 98 , పశువులకు వైద్యం అందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు పాటిపండ్ల వెంకటేశ్వర్లు, చిమ్మిలి వెంకటేశ్వర్లు, ఎర్ర మాధవరావు , మరియు గోపాలమిత్ర మాల్యాద్రి, సిబ్బందితో పాటు రైతులు పాల్గొన్నారు.

## తిరుపతి, చిత్తూరు జిల్లాల్లో డిప్యూటీ సి యం పవన్ కళ్యాణ్ పర్యటన...

**నెల్లూరు: పెన్ పవర్ నవంబర్ 4**

రాష్ట్ర ఉపముఖ్యమంత్రివర్యులు, అటవీ పర్యావరణ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ రెండు రోజులపాటు తిరుపతి, చిత్తూరు జిల్లాల్లో పర్యటిస్తారు. ఈ నెల 8వ తేదీ తిరుపతి జిల్లా పరిధిలోని ఎర్రచందనం డిపోని సందర్శిస్తారు. అనంతరం జిల్లా కలెక్టరేట్ లో ఎర్రచందనం అక్రమ రవాణా, స్మగ్లింగ్ నిరోధంపై టాస్క్ ఫోర్స్, అటవీ శాఖ అధికారులతో నిర్వహించే సమీక్ష సమావేశంలో పాల్గొంటారు. 9వ తేదీ పలమనేరులోని కుంకీ ఏనుగుల క్యాంపును సందర్శిస్తారు. కుంకీ ఏనుగుల సంరక్షణతోపాటు, ఏనుగులు, మనుషుల మధ్య సంఘర్షణ నియంత్రణకు అనుసరిస్తున్న నూతన సాంకేతిక విధానాలను పరిశీలిస్తారు.



## రాయల చెరువును సందర్శించిన కాంగ్రెస్ నేతలు







**శ్రీ కాళహస్తి,పెన్ పవర్,నవంబర్ 6**

తిరుపతి జిల్లా, కేవీబీ పురం మండలం, పాతపాలెం వద్ద గల రాయలచెరువు ప్రమాదవశాత్తు కట్ట తెగిపోవడంతో తిరుపతి జిల్లా డీసీసీ అధ్యక్షులు బాలగురవం బాబు ఆధ్వర్యంలో కల్లతూరు గ్రామం, కలత్తూరు హరిజనవాడ ను సందర్శించి వారిని పరామర్శించి, సంబంధిత అధికారులకు చరవాణి ద్వారా వెనువెంటనే సహాయక చర్యలు చేపట్టి నష్టపోయిన కుటుంబాలను ఆర్థికంగా ఆదుకోవాలని వారు కోరారు, చనిపోయిన పశుసంపదను చూసి తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త తలపా దామోదరం రెడ్డి, జిల్లా కోశాధికారి వేలు రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు శబరి రాజన్ రెడ్డి,కేవీబీ పురం మండల అధ్యక్షులు శివప్రసాద్, పిచ్చాటూరు మండల అధ్యక్షులు తిరుమల, శ్రీకాళహస్తి మండల అధ్యక్షులు సురేంద్ర రెడ్డి, శ్రీకాళహస్తి పట్టణ యువజన అధ్యక్షులు ఆంటోనీ, నాగలాపురం మండల అధ్యక్షులు షణ్ముగం, రమేష్, గోపి, సురేంద్ర, సామ్రాట్, అజిత్, సౌందర్ రాజన్, సుమన్, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందించిన ఎమ్మెల్యే డాక్టర్ పాశిం







**గూడూరు, పెన్ పవర్,నవంబర్,6:**

సంఘసేవ భావంతో ముందడుగు వేస్తున్న శాసన సభ్యులు డా. పాశిం సునీల్ కుమార్, ఇటీవల మరణించిన పార్టీ కార్యకర్తల కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేశారు. గూడూరు పట్టణంలోని 1వ వార్డు నందు స్వర్గస్తులైన రాజా కుటుంబానికి రూ. 5,000 ఆర్థిక సహాయాన్ని శాసన సభ్యుల తరఫున స్థానిక నాయకుడు కస్తూరి గురవయ్య అందజేశారు. కోట మండలం - కోక్కుపాడు పంచాయతీ సూరిశెట్టిపాలెం గ్రామం నందు స్వర్గస్తులైన చింతల పెంచలయ్య కుటుంబానికి రూ. 5,000 సహాయాన్ని శాసన సభ్యుల తరఫున కోట మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పలగాటి భాస్కర్ రెడ్డి, పలగాటి జితేందర్ రెడ్డి, యరటపల్లి శ్యాంప్రసాద్ రెడ్డి మరియు ఇతరులు అందజేశారు. వాకాడు మండలం - తూపిలిపాలెం గ్రామం నందు స్వర్గస్తులైన పార్టీ కార్యకర్త ఈగ రమణమ్మ కుటుంబానికి రూ. 3,000 ఆర్థిక సహాయాన్ని శాసన సభ్యుల తరఫున స్థానిక నాయకుడు గోవింద అందజేశారు. పార్టీ కార్యకర్తల సేవలను స్మరించుకుంటూ వారి కుటుంబాలకు అండగా ఉంటానని శాసన సభ్యులు డా. పాశిం సునీల్ కుమార్ తెలిపారు.

## పలువురికి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే

### పాశిం సునీల్ కుమార్



**గూడూరు, పెన్ పవర్,నవంబర్,6:**

16వ వార్డు పూలతోట ప్రాంతంలో స్వర్గస్తులైన పార్టీ నాయకులు, మాజీ కౌన్సిలర్ సనిశెట్టి వెంకటేశ్వర్లు భౌతికకాయానికి పూలమాల వేసి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. అదే విధంగా చర్చ్ కాంపౌండ్ నందు స్వర్గస్తులైన ఎస్ ఎం జి హై స్కూల్ కరస్పాండెంట్ గద్దె పరిమళా దేవి భౌతికకాయానికి పూలమాల వేసి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను ఓదార్చిన ఎమ్మెల్యే డాక్టర్ పాశిం సునీల్ కుమార్. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మరణించిన వారిపట్ల సంతాపం వ్యక్తం చేశారు.

## నారా లోకేష్‌కు కృత్ఞతలు తెలిపిన ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్






**గూడూరు, పెన్ పవర్,నవంబర్ 6**

యువగలం పాదయాత్రలో గూడూరును నెల్లూరు జిల్లాలో కలుపుతామని ఇచ్చిన హామీ మేరకు, గూడూరును నెల్లూరు జిల్లాలో కలిపే ప్రతిపాదనలను మంత్రి వర్గం సమావేశానికి సిఫారసు చేసిన రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు ని గూడూరు శాసన సభ్యులు పాశిం సునీల్ కుమార్ కలసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ మాట్లాడుతూ, గూడూరు ప్రజల దీర్ఘకాల కోరిక నెరవేరేందుకు ప్రభుత్వం ముందడుగు వేయడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. అలాగే, ఈ నిర్ణయం గూడూరు అభివృద్ధికి దోహదం చేస్తుందని తెలిపారు.

## నీటి సమస్య పరిష్కారానికి చర్యలు..

### ఎంపిడిఓ దిలీప్ కుమార్ నాయక్



**గూడూరు, పెన్ పవర్,నవంబర్,6**

కోటలోని ఆకుతోటదిబ్బ ప్రాంతంలో ఇళ్లలోకి మురుగు నీరు ప్రవేశిస్తున్న సమస్యపై ఎంపీడీఓ దిలీప్ కుమార్ నాయక్, ఇంజినీరింగ్ అసిస్టెంట్ రోషన్ ప్రాంతాన్ని సందర్శించి,బాధితుల నుంచి వివరాలు సేకరించారు. కల్వర్టు వద్ద చెత్త పేరుకుపోవడం వల్ల నీటి ప్రవాహం అడ్డంకి అవుతోందని గుర్తించారు. సమస్య పరిష్కారానికి ఆర్డబ్ల్యూఎస్ ఏఈతో చర్చించి చర్యలు తీసుకుంటామని ఎంపీడీఓ తెలిపారు. కోట పంచాయతీ సిబ్బంది పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టి చెత్త తొలగించారు. ప్రతిరోజు చెత్త బండి వచ్చేలా ఏర్పాట్లు చేయాలని ఆదేశాలు జారీ చేశారు. కల్వర్టు మరమ్మత్తులతో శాశ్వత పరిష్కారానికి కృషి చేస్తానని మాజీ ఎంపీపీ నల్లపరెడ్డి వినోద్ కుమార్ రెడ్డి తెలిపారు.

# సామాన్య భక్తుడులా చైర్మన్....







**శ్రీ కాళహస్తి,పెన్ పవర్,నవంబర్ 6**

నేడు అన్నదానం నందు పరిశీలనలో భాగంగా సాధించింది భక్తులతో




కలిసి స్వామివారి అన్న ప్రసాదం స్వీకరించారు. జనంలో జనసేన పార్టీ కలిసి జీవిస్తుంది...జనంతో మమేకమై పార్టీ బలాన్ని పెంచుకుంటుంది, అనే నినాదం పార్టీ అధీనేత పవన్ కళ్యాణ్ ఆదేశాలను ఆమలు పరచడంలో కృతనిష్చుడ్యైన చైర్మన్ సాయి. శ్రీ కాళహస్తీశ్వర స్వామి వారి ఆలయం దినదినాభివృద్ధి చెందుతున్న తరుణంలో భక్తుల ఆకలి తీర్చే అన్నప్రసాదం నందు తనదైన శైలిలో భక్తులతో మమేకమై అన్నప్రసాదం స్వీకరిస్తు,అందులోని లోపాలను పరిశీలిస్తు సిబ్బందికి సూచనలు సలహాలు ఇస్తు భక్తుల మనసు దోచుకుంటున్న చైర్మన్ కొట్టే సాయి ప్రసాద్.. లోపాలు అన్నదానం నందు ఉపయోగించే ఆరటి ఆకులలో నాణ్యత లోపాన్ని గుర్తించట భక్తులకు అన్నప్రసదం అందించే సిబ్బంది ఓం నమశ్శివాయ అంటు ఆప్యాయంగా పలకరిస్తు భక్తులకు అన్నప్రసాదం అందించాలని సిబ్బందికి సూచనలు చేసారు.

### ప్రజా సమస్యలపై రాష్ట్రస్థాయి డయల్ ఫర్

## "ప్రజా సత్తా హెల్ప్" పులగర శోభన్ బాబు

**పెళ్లకూరు, పెన్ పవర్, నవంబర్ 6**



ప్రజాసత్తా అధ్వర్యంలో వ్యవసాయ పొలాల సమస్యలు పరిష్కరించాలని, ప్రభుత్వ స్థలాల అన్యాక్రాంతాలను అరికట్టాలని కోరుతూ గురువారం తిరుపతి జిల్లా,పెళ్ళకూరు మండల తహశీల్దార్ సి.హెచ్ హరికృష్ణకు ప్రజాసత్తా వ్యవస్థాపక అధ్యక్షులు పులగర శోభనబాబు వినతి పత్రం సమర్పించారు.ఈసందర్భంగా తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దర్ హరికృష్ణతో శోభనబాబు మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని మండలాలలో గత ప్రభుత్వంలో వ్యవసాయ పొలాలు రీసర్వే చేసి, పాసుపుస్తకాలు ఇచ్చినారు. అప్పట్లో రీసర్వేలో నమోదు కాని పొలాలకు ఎల్ పి నెంబర్లు లేక అడంగల్,1 బి లు ఆన్లైన్లో రాక రైతులు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వ పథకాలు పొందుటకు ఇబ్బందులు పడుతున్నారు అని వివరించారు.సాగుబడి లో ఉన్న వ్యవసాయ పొలాలకు అడంగల్ నందు గ్రామ కంఠం, గ్రామనత్తం అని వస్తున్నందున రిజిస్ట్రేషన్లు కాకుండా,పాసుపుస్తకాలు రాని సమస్యలు పరిష్కరించాలని పులగర పేర్కొన్నారు.ప్రభుత్వ స్థలాలను ఆక్రమించిన ప్రాంతాలలో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసి ప్రభుత్వ స్థలాలను పరిరక్షించాలని తమ వినతి పత్రం రాష్ట్ర ప్రభుత్వానికి పంపించాలని శోభనబాబు సూచించారు.

**ఈనెల 8 న రెవెన్యూ సమస్యలపై రాష్ట్ర స్థాయి డయిల్ ఫర్ "ప్రజాసత్తా హెల్ప్" :: పులగర**


ప్రజాసత్తా ఆధ్వర్యంలో ప్రజలు సమస్యలు పరిష్కరించేందుకు కుల,మత,వర్గ, రాజకీయాలకు అతీతంగా 2004 నుండి డయిల్ ఫర్ ప్రజాసత్తా హెల్ప్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు,ఈనెల 8 వ తేదీన రాష్ట్ర స్థాయిలో అన్ని మండలాల్లో ఉన్న అన్ని వర్గాల రైతులు ఉదయం 7గంటల నుండి రాత్రి 7గంటల లోపు 9989385993 నంబరుకు ఫోన్ లేదా వాట్సాప్ ద్వారా రెవిన్యూ సమస్యలపై సంప్రదించాలని ప్రజాసత్తా వ్యవస్థాపక,జాతీయ అధ్యక్షులు పులగర శోభనబాబు తెలిపారు.

## విశేష అలంకరణలో ఇష్టకామేశ్వరి దేవి...

### భక్తులతో కిటకిటలాడిన ఘటిక సిద్దేశ్వరాలయం...



**సీతారాంపురం పెన్ పవర్ ఒనవంబర్ 06**



శైవ క్షేత్రాల్లో ఒకటైన ఘటిక సిద్దేశ్వరాలయం కార్తీక మాసంలో భక్తులతో ఈ ఆలయం కిటకిటలాడుతుంది. వేకువ జాము నుంచే వివిధ ప్రాంతాల నుంచి పక్క జిల్లాల నుంచి భక్తులు. అయ్యప్ప మాల మరియు శివమాలలు ధరించినటువంటి భక్తులు తండోపతండాలుగా వచ్చి. భక్తిశ్రద్ధలతో అభిషేకాలు పూజలు చేసి వాళ్ల భక్తి భావాలను చాటుతున్నారు. కార్తీక పౌర్ణమి సందర్భంగా ఘటిక సిద్దేశ్వరం ఆలయంలో ఉన్న ఇష్టకామేశ్వరి దేవి విశేషాలంకరణలో అందరిని ఆకట్టుకుంది. ఈ ఆలయానికి వచ్చే భక్తులు ఈ మధ్య కురిసిన వర్షాల కారణంగా రోడ్డు మార్గం బాగా దెబ్బతిని భక్తులకి ఆటంకంగా ఉంది. సందర్భంగా ఆర్డీవో పావని గారు విచ్చేసి రోడ్డుకు సంబంధించిన ఆలయానికి సంబంధించిన కొన్ని మరమ్మతలను త్వరితముగా పూర్తిచేసి భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా చూశారు. గురువారం కూడా ఈ ఆలయం భక్తులతో కళకళలాడింది. భక్తులకు ఇబ్బంది కలగకుండా ఈ ఆలయాన్ని దాతలు ప్రభుత్వం కూడా చొరవ చూపి రాబోయే మహాశివరాత్రి కి భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా చూడగలరని ప్రజలు ఆకాంక్షిస్తున్నారు.

## 10వ వార్డ్‌లో జోరుగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమం



**కావలి :పెన్ పవర్ -(ఆర్సీ ఇంచార్జ్ )నవంబర్ 6**

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు కావలి నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి, మాజీ శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి ఆదేశానుసారంగా గురువారం కావలి పట్టణంలోని 10 వ వార్డులో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ కుందుర్తి కామయ్య, మాజీ కౌన్సిలర్ కుందుర్తి సునీత దంపతుల ఆధ్వర్యంలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని వార్డులో భారీ ఎత్తున నిర్వహించారు. వార్డులోని నాయకుల సమన్వయంతో కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని జోరుగా నిర్వహించారు. వార్డులోని అందరి చేత సంతకాల సేకరణ చేపట్టారు. ఈ సందర్భంగా కుందుర్తి కామయ్య మాట్లాడుతూ వైస్సార్సీపీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి సూచనల మేరకు కావలి నియోజకవర్గం వైస్సార్సీపీ ఇంచార్జ్ రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి అదేశాల మేరకు కావలి పట్టణంలోని 10వ వ వార్డులో కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం కూటమి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ప్రభుత్వం మెడికల్ కాలేజీల ప్రవేటికరణంకు వ్యతిరేకించి కోటి సంతకాలు సేకరణ చేసి గవర్నర్ కు అందజేసి మెడికల్ కాలేజీల ప్రైవేటీ కరణను అడ్డుకోవాలని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. కూటమి పాలకులు అవలంబిస్తున్న విధానానికి మనమందరం కలిసికట్టుగా అడ్డుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు ప్రజలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## డిప్యూటీ డీ ఈ ఓ ఆకస్మిక తనిఖీ

**గూడూరు, పెన్ పవర్,నవంబర్,6:**

వాకాడు మండలంలోని ఎస్.ఎల్.సి.ఈ.ఎఫ్ పాఠశాలను డిప్యూటీ డీఈఓ సనత్ ఆకస్మికంగా సందర్శించారు. విద్యార్థుల హాజరు, బోధన నాణ్యత, పాఠశాల పరిశుభ్రత, రికార్డు నిర్వహణ వంటి అంశాలను పరిశీలించారు. ఉపాధ్యాయులతో సమావేశమై విద్యా ప్రమాణాల మెరుగుదలపై సూచనలు ఇచ్చారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదవాలని, తల్లిదండ్రుల సహకారం అవసరమని పేర్కొన్నారు. ఈ సందర్శనలో మండల విద్యాధికారులు నసీం ఆలీ, ఆనంద్, ప్రధానోపాధ్యాయులు ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



